విశాలాంధ్ర

కవి సార్వభౌమునికి పల్నాటి ఉత్తరం

[పల్నాటి కృష్ణమ్మ]

ఆమె సీతకాదు
అది అశోకవనముకాదు కాని
వారధి కడుతున్నారన్న
వార్త విన్న భూజాత చందంగా
కనుల మతాబాలనుండి
ఆణి ముత్యాలు చిందిస్తుంది,
అంతే—
ఆమె సీతకాదు
సర్పాలకూ తేళ్ళకూ నడుమ
చిల్లర దేవుళ్ళతో సతమతమౌతూ
పుట్ట జొన్న కూళ్ళయినా
చాలీ చాలకుండానే తింటూ
కాలానికి ఎదురీదిన
పల్నాటిసీమ
ఇంకా
ఏకులు వడుకుతూనే వుందామె
చందమామలోని అప్పకు
వారనురాలుగా—
ఈనాడామెకు కాలం
శుభవర్తమానాన్ని తెచ్చింది
ఏ సూక్తులకు లిమిటేషన్ని
మోసుకొనివచ్చింది శ్రీనాథకవీ!
ఆమె అంతరాంతరాలలో ఇప్పుడు
ఆనంద ఝరజాల వెల్తురు
గజ్జలచప్పుడు
మీ త్రికాలజ్ఞత్వం
ఈ చిచ్చుబుడ్డి చినుకులు రాలని
చీకటిఎడారిమీద (భావిలో)
ఇంత వెల్తురు వర్షం వాలగలదని
ఊహించనేలేదు మీ కాలం
ఆసౌధ్యమన ప్రత్యుత్తరంతే
ఈదెంత శాస్త్రారమో వచించు
అవనిని ముంచెత్తే
ఆషాఢ మేఘం కూడా
ఎడారి అంచుల్లోకి పోలేదంటే
పహేతుకంగానే వూదనుకుంటాం
కాని
మనిషి దేయాలనుకుంటే
సాధ్యం కాలేదంటే
మట్టికూడా
మందస్మితం చేస్తుందేమో!
ఎక్కడ మానవుని పాదస్పర్శకు
చిక్కని తలం-ఏలోకానకూడలేదే
గాలిని ఆశ్రయించి తిరిగే
మేఘాలకు సొంతగమనం లేదుకాని
మనిషేం
విజ్ఞానపక్షాలున్నయ్
కత్తులవంటి కొండలమీద
కోటలు కట్టినవాడే అప్పుడే
ఆంతర్యం అదికాదు
పౌక్షికం మా విజ్ఞానసౌందర్యం
గడపమీద దీపం పెట్టటం ఎరుగరు
పడకగదుల్లో తప్ప!
నిజంగా మీ ఊహలు వర్తులాలు
వానికి బిందువు రాజరికం!
విజ్ఞానానికి
వృద్ధాప్యంలేదు యౌవనం వినా
అస్యుతాంధసులకుమల్లె!
పురూరవునికోసం
అలోకాన్ని వదిలి నేలకు
ఊర్వశిరాలా! అలా అది
ప్రజాజీవనం మీదికి
పరిమళించిం దిప్పుడు
నిప్పచ్చరలలోపడి
ఈసురోమన్న
పల్నాటిని
పరిహసిందావుకదూ
శృంగార శ్రీనాథా!
తిలపిష్టంతిన్నరోజుల్లోనైనా
స్ఫురించలేదా
అంబలిత్రావి అరకదున్నే
మా 'వనుధేళు'ని వ్యథ
జొన్నన్నమైనా చాలక ఏడ్చే
మా 'కుసుమాయుధు'ని క్షుద్బాధ
బండకొయ్యల్ని మోసేవారి
బతుకుల్ని ఎలా మరచి
దివిజ కవివరుల గుండెల్ని
దిగ్గురనిపించను వెళ్ళావ్?
కవీ! నీవు
క్రాంత దరిశివి కాదు
లోకశ్రేయస్సంటే మీ
నిఘంటువులో
లోకేశుల శ్రేయస్సూ
మీ శ్రేయస్సూ - అంతే
పేదరికం
పరిహాసపాత్రమయిందా
దేవమాతృకత్వం
శిశిరంగా మార్చిన భూమిమీదికి
వెళ్ళి
రసికతను ఎలా దేవుళ్ళాడావ్
కారుణ్యాన్ని, సౌహార్దాన్ని
గండపెండేరాల
బానిసకాళ్ళయందు
మత్తులో
నిన్ను నీవే మరచిపోయావా
నీకవితావస్తువు నీరుకారింది
కాలం మారింది
మానవతానురక్తిలో
దేవమాతృకత్వ శృంఖలంనుంచి
మా భూములకు విముక్తి కలిగింది
అదిగో అల్లది సాగరే
అందరికోసం
మదించి సృజించుకుంటున్న
పీయూషధార
రేపైనా
మా వనుధేళుడు తృప్తిగా
వ్యవసాయం చేస్తాడు
కుసుమాయుధుడుసన్నన్నంతింటూడు
ఇక్షుధనువుల్ని కూడా పండిస్తాడు
సాగరతీరంలో - శీతల
సమీరంలో
సాహిత్య గోష్ఠులు
విశ్వవిద్యాలయం
వగైరా వెలయగలవు
ఇంకా కొత్తపారాన్ని
కాలం నేర్పగలదు
కథావస్తువు
ఇంకా ఇంకా మారగలదు
అందుకే
ఆమె కన్నుల మతాబాలలో
ఆణిముత్యాలు జాలువారాయి

తెలుగులో పిల్లల సాహిత్యం

— ఒక సమీక్ష

ఈ నాడు మనం పిల్లల, సాహిత్యం అ సాహిత్యం, ఈ సాహిత్యం అని గప్పాలు కొడుతున్నామే గాని, మన సాహిత్యం (పిల్లల) ఎంతమందుకు పెళ్ళిందీ, దీనివల్ల పిల్లల కేమయినా లాభాలుంటున్నాయా, లేదా? అనే విషయాలను గురించి ఎవ్వరూ పట్టించుకొన్నట్టు కనపడదు. పట్టించుకొనే వారెవరైనా వున్నా వారి మాటలను వినిపించుకొనే రచయితలు లేరు. పిల్లల విజ్ఞానానికి తోడ్పడే రచయితలు లేక పోలేదు. కాని వారికంటే వ్యర్థమయిన రచనలు చేసే శక్తిమే ఎక్కువ.

పిల్లల పత్రికలైన 'చందమామ', 'బాలమిత్ర' పత్రికలలో వేసుకో నే రచనలెటువంటివి?

రాజకుమారుల, రాజకుమార్తెల కథలు! అందులోని పాత్రలెటువంటివి? రాజకుమారునికి ఏడుక్కడు వ్యతిరేకి అయినా వాడు పరమ దుష్టుడు, నీచుడు అయినట్టు రచయితలు వర్ణించుతారు. ఇటువంటి భావనయే పిల్లల్లో బాగా నాటుకు పోతుంది. వారు కాలగమనాన్ని గమనించక రాజకుమారులూ, మంత్రికులూ అనే అప్రస్తుత విషయాలను గురించి ఆలోచిస్తూ తమ బుర్రలను పాడుచేసుకుంటారు.

రాజులేనాడో పోయారు ఇది ప్రజాస్వామ్యయుగం. ఇప్పుడు రాజు, రాజ

బి. నాగరాజారావు

భక్తి అనే మాటల కర్థంలేదు. ఈ రచనలు భావి పౌరులయిన పిల్లలకు ప్రజాస్వామ్యమంటే ఏమిటో తెలియనివ్వకుండా జేయటానికి దోహదకారి అవుతాయి కాని, ఇటువంటి అభివృద్ధి నిరోధక విషయాలతో రచయితలూ, పిల్లల పత్రికలవారూ ప్రాధాన్యం ఇస్తున్నారు.

"[illegible]" లోని శక్తులనుగురించి, విహారయాత్రలను గురించి రచనలు వసుంధేవి తరువాత వాటిని విరమించుకొని, మన దేశంలోని విశేషాలను వేసుడం ప్రారంభించారు కాని, తరువాత ఈ శిక్షణను గూడ తీసివేసి, పత్రికనిండా రాజు, మంత్రి కుల కథలే వేస్తున్నారు.

"బాలమిత్ర"లో 'సాగర సుందరి' అనే పెద్ద సీరియల్ ప్రారంభించి సముద్ర కన్యలూ, రాకుమారుడూ వగైరాలతో దాన్ని నింపి వేశారు. "చందమామ"లో 'రాకానికీయ'లో 'ఇందుకోట'వగైరా సీరియల్సు ఎడతెగకుండా బాలపాఠకులపైన తుకిపించారు. వాటివల్ల పిల్లలకు దక్కేది కొన్ని మూఢ నమ్మకాలు మాత్రం. దయ్యాలు, భూతాలు, రాక్షసులు, మంత్రాలు వటిని గురించి ఊహాగానాలున్నూ.

"ఏతే మన తెలుగూ పిల్లలవిజ్ఞానానికి తోడ్పడిన రచనలు లేవా?" అని ప్రశ్నించవచ్చు.

ఎందుకు లేవు? వున్నాయి కాని, వాటి సంఖ్య చాల తక్కువ.

శ్రీ మహీధర రామిని మోహన్ గారు పిల్లలకిరమయే భాషలో 'ప్రపంచానికి ఆఖరు గడియలు' అని ఒక పుస్తకం వ్రాశారు. ఇందులో ప్రపంచ వినాశనాన్ని గురించి ప్రజల అజ్ఞానపు టూహలు, వారిని మరింత భయపెట్టే జ్యోతిష్కులూ, ఖగోళ శాస్త్రజ్ఞులూ, గ్రహాలూ, తోకచుక్కలూ, అణుశక్తి, శాస్త్రీయంగా ప్రపంచానికి

(మిగతా రెండవ పేజీలో)

డప్పు — చిత్రం: వై. బాలయ్య

చిత్రజగత్తు

యుద్ధాలులేని భవిష్యత్తు?

లార్డ్ రసెల్ వంటి శాంతికాముక మేధావి ప్రపంచ మారణహోమానికి నాలు జరగవలసిన ఏర్పాట్లన్నీ జరుగుతున్నాయనీ, అణ్వస్త్ర ప్రయోగం ముందుగా రష్యాదేనీ, అమెరికా ఎదురుదెబ్బ తీస్తే, ఏదేశంలో ఎంతెంత జనసమష్టి ఏరీతిగా నష్టపోతే అంతకంటే ఎక్కువగా [illegible] చెబుతున్నాడు. రసెల్ తొంభై ఏళ్ళవాడు, విజ్ఞాని, అకారణంగా జనాన్ని భయపెట్టి "అదుగో పులి" అంటే "ఇదుగో తోక" అనే రకం మనిషి కాడు.

రెండో ప్రపంచయుద్ధం రాకపూర్వం వెర్సైల్సాలో లన్నాడు- ప్రపంచంలో పడ్డి, పన్నెండు మంది తలుచుకుంటే ప్రపంచ యుద్ధం తెచ్చి పెట్టగలరని. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ ప్రజాభిప్రాయం లేదా రాజకీయ చైతన్యం ఘనంగా ఉటూ ఆ పరిస్థితి మారిపోయి కాని అణ్వస్త్రాలు ఎక్కువైపోయి పరిస్థితిని పాడుచేశాయి రాకెట్ ప్రయోగాలు అణ్వస్త్ర ప్రమాదాన్ని మరింత పెంచాయి అణ్వస్త్ర నిషేధమూ, సైనిక బలాల తగ్గింపు, సమగ్ర నిరాయుధీకరణా - వీటిని గురించి జరిగే అంతర్జాతీయ చర్చలన్నీ అన్ని పక్షాలవారికీ పసుమైన తీయక ఆర్థిక సహకారంతో దరిద్రాన్ని తొలగించుకుంటే మానవజాతి చరిత్రలోనే ఒక స్వర్ణయుగం ఆరంభమవుతుందని ఆశ ఉంటూ వచ్చింది.

ఈ స్వర్ణయుగం రావటానికి ప్రపంచమంతటా ఒకే రాజకీయ, సాంఘిక సిద్ధాంతం అమలులో ఉండటం [illegible] లేదు. ఎందుచేతనంటే దురాక్రమణ వాంఛలేని దేశాలలో పెట్టుబడిదారీ విధానం అమలులో వుండినా, సోషలిస్టు విధానం అమలులో ఉండినా, తమ దేశంలోలాగా మిశ్రమఆర్థిక వ్యవస్థ ఉండినా కూడా ప్రపంచశాంతికి భంగం ఉండదు. యూరపులో అనేక దేశాలు ఏనాడూ దురాక్రమణవాంఛ కనబరచలేదు. వాటిలో కొన్ని దురాక్రమణకు గురికావటం జరిగిందేగాని ఈ దేశాలు పెట్టుబడిదారీ విధానాన్నే అవలంబించాయి.

అనేకదేశాలు కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలలో చాలావాటికి దురాక్రమణ వాంఛలేదు. మనదేశానికి అంతర్జాతీయ రంగంలో గౌరవ ప్రతిపత్తులుండటానికి ప్రధాన కారణం మన ప్రభుత్వానికి దురాక్రమణ వాంఛ లేకపోవటమే. గోవాలో పోర్చుగీసువారి ఆక్రమణనూ, ఫ్రాన్సు వలస ప్రాంతాలలో ఫ్రెంచివారి

కొడవటిగంటి కుటుంబరావు

శాంతి వాంఛ ఉన్నట్టు కనబడదు. యుద్ధ యత్నాలకింద అన్ని దేశాలూ కనీసం 50 వేల కోట్ల రూపాయలలో ఏటా ఖర్చు చేస్తున్నాయంట. ఈ ఖర్చుతో ప్రపంచంలో బడుగు దేశాలన్నవి కేకుండా చెయ్యవచ్చు! భూలోకాన్ని స్వర్గం నిర్మించవచ్చు! కాని అందుకుగాను అనివార్యమైన ప్రతిబంధకాలేవో ఉండి ఉండాలి లేకపోతే మానవజాతికి ఈ అణ్వస్త్రభయం ఇంతగా ఎందుకుంటుంది?

మానవజాతి యొక్క అంతస్సంఘర్షణే చిన్న యుద్ధాలకూ, పెద్దయుద్ధాలకూ వెనక ఉంటుంది. ఈ సంఘర్షణకు కారణం పచ్చి దురాక్రమణ వాంఛ కావచ్చు. సాంఘిక సిద్ధాంతాలమధ్య వైషమ్యంకూడా కావచ్చు. నని కొందరినమ్మకం. కాని బాగా ఆలోచిస్తే సిద్ధాంతాలమధ్య వైషమ్యకు వేది దురాక్రమణ వాంఛకు ఒక ముసుగుగా కనిపిస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధమప్పుడు ఫాసిసు రాజ్యాలకు ప్రజాస్వామ్య దేశాలకింద చలామణీ అవుతూండ వికూడా దోహదం చేశాయి. ఆ శక్తులను అణచక గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడినప్పుడు ఇంగ్లండు, అమెరికాలు రష్యాతో చేతులు కలపటానికి సాంఘిక సిద్ధాంతాల మధ్య గల లేదా ఏమీ అడ్డురాలేదు.

రెండవ ప్రపంచయుద్ధం ముగిసినాక ఆసియాలోట్ల ప్రాంతీయ యుద్ధాలు చెలరేగాయి. వాటన్నిటివెనకా మార్క్సిస్టు సామ్రాజ్యవాదులూ, నవ వలస విధానమూ ఉన్నట్టు రజువుచెయ్యటానికి వీలవుతూవచ్చింది. విశ్వరాజ్యసమితి ఆధ్వర్యాన ప్రపంచంలోని అన్ని ప్రాంతాలూ స్వతంత్రమై అంతర్జాతీయ ఆర్థిక సహకారంతో దరిద్రాన్ని తొలగించుకుంటే మానవజాతి చరిత్రలోనే ఒక స్వర్ణయుగం ఆరంభమవుతుందని ఆశ ఉంటూ వచ్చింది.

ఈ స్వర్ణయుగం రావటానికి ప్రపంచమంతటా ఒకే రాజకీయ, సాంఘిక సిద్ధాంతం అమలులో ఉండటం [illegible] లేదు. ఎందుచేతనంటే దురాక్రమణ వాంఛలేని దేశాలలో పెట్టుబడిదారీ విధానం అమలులో వుండినా, సోషలిస్టు విధానం అమలులో ఉండినా, తమ దేశంలోలాగా మిశ్రమఆర్థిక వ్యవస్థ ఉండినా కూడా ప్రపంచశాంతికి భంగం ఉండదు. యూరపులో అనేక దేశాలు ఏనాడూ దురాక్రమణవాంఛ కనబరచలేదు. వాటిలో కొన్ని దురాక్రమణకు గురికావటం జరిగిందేగాని ఈ దేశాలు పెట్టుబడిదారీ విధానాన్నే అవలంబించాయి.

అనేకదేశాలు కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలలో చాలావాటికి దురాక్రమణ వాంఛలేదు. మనదేశానికి అంతర్జాతీయ రంగంలో గౌరవ ప్రతిపత్తులుండటానికి ప్రధాన కారణం మన ప్రభుత్వానికి దురాక్రమణ వాంఛ లేకపోవటమే. గోవాలో పోర్చుగీసువారి ఆక్రమణనూ, ఫ్రాన్సు వలస ప్రాంతాలలో ఫ్రెంచివారి కుల దురాక్రమణకింద ఉన్న ప్రాంతాన్ని విముక్తం చేసుకోకపోటంలేదు. ఇండియా పట్టిక దీక్షను ఎవరు బలపరుస్తున్నారు, ఎవరు వ్యతిరేకిస్తున్నారనేది రాజకీయజ్ఞులకు చాలా ముఖ్యమైన సమస్య కావచ్చు. సోషలిస్టు వ్యవస్థగల దేశాలుకూడా దురాక్రమణవాంఛకనుకని "బలంతో బెదరించే" (Position of strength) పద్ధతి అవలంబిస్తే భవిష్యత్తులో ప్రపంచశాంతికి ఏమాత్రం అవకాశాలుంటాయా అని నా బోటి పౌరుడు సందేహపడకతప్పదు.

ఫిల్ము దర్శకుడుగా లియో టాల్‌స్టాయ్

1910 నవంబరులో, యాస్నయా పోల్యానాకు సమీపంలోగల కోచెటీ గ్రామంలో లియోటాల్‌స్టాయ్ సహకారంతో "రష్యన్ వివాహం" అనే ఫిల్ము తయారు చేయబడింది. ఓక్యోర్ ఉపాధ్యాయుడు శిక్షణపొందిన విద్యార్థులూ, స్థానిక జానపద కళాభిమానులు కొందరు యీ చిత్రంలో ఆ నాడు పాల్గొన్న కారణంగా కొంతమందిని కలుసుకొని యీ చిత్రాన్ని గురించినవివరాలు సేకరించాను.

ఈ చిత్రానికి "కళాకారులను" టాల్‌స్టాయ్ కూర్చి యొంచిన కథ లియో టాల్‌స్టాయ్ యీ చిత్రానికి [illegible] ప్రాచీన పద్ధతిలో, సాంప్రదాయకమైన దుస్తులలో ఈ "పెళ్ళి" జరిగింది. ప్రజల బిందులూ వినోదాలు అన్నీ ఫిల్ములో చిత్రించబడ్డాయి. ఇది కోచెటీ గ్రామములో ప్రదర్శించగా, చాలామంది రైతులు తామందులో వున్నట్లు గుర్తుపట్టారు. తరువాత ఈ చిత్రం చేస్తుందో తెలీదు.

లియోటాల్‌స్టాయ్ గురించి చలనచిత్రం

"న్యూయార్క్ నుండి యాస్నయా పోల్యానా" అనే కొత్త చలనచిత్రం తొలి ప్రదర్శన మాస్కోలో జరిగింది. ఈ చిత్రంలోని సంఘటనలు ఈ శతాబ్దారంభంలో వాస్తవంగా జరిగినవే. ఇద్దరు రష్యన్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నందుకు శిక్షపడుతుందని భయపడి అమెరికా పారిపోయారు. ఎడిసన్ కర్మ తిమళేదేనా పని దొరకడానికి సాయం చెయ్యమని వారక్కడ నుండి లియోటాల్‌స్టాయ్‌కి లేఖ వ్రాశారు. టాల్‌స్టాయ్ ఎడిసన్‌కు లేఖ వ్రాయగా ఆయన వారికి తన కార్ఖానాలో ఉద్యోగమిప్పించారు.

టాల్‌స్టాయ్ జీవించి వున్నప్పుడు ఆయనసూర్తి తీసిన దృశ్యాలు కొన్ని యీ చిత్రంలో వున్నాయి.

షెక్స్‌పియర్ "హేమ్లెట్" సోవియట్ దేశంలో చలన చిత్రంగా నిర్మాణం

షేక్స్‌పియర్ రచించిన "హేమ్లెట్" నాటకాన్ని ప్రఖ్యాత సోవియట్ దర్శకుడు గ్రిగోరీ కోజింట్సెవ్ చలనచిత్రంగా తియారు చేస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా నిర్మించబడుతుంది. ప్రఖ్యాత సోవియట్ నటీనటులిందులో పాల్గొంటున్నారు. డిమిట్రీ షోస్టకోవిచ్ దీనికి సంగీతాన్ని కూర్చుతాయి. ఈ చిత్రం షూటింగు లెనిన్ గ్రాడ్, తాలిన్ నగరాలలోనూ, మర్మన్‌స్క్‌వద్దనూ, ఆర్కిటిక్ మండలంలోనూ జరుగుతుంది.

కుష్ఠువుల డాక్టరుగారిరాక!

మా డాక్టరుగారగు, వైద్యశ్రీ

గ్రంథే రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, బరంపురం, తుని, వరంగల్, హైద్రాబాద్, అనంతపురం, మద్రాస్ పట్టణముల రాక!!!

ప్రజలకు హెచ్చరిక!

ఈమధ్య మాడాక్టరుగారి శిష్యుడనని ఒక మహమ్మదీయుడు నలగొండజిల్లాలోను, డాక్టరుగారి గురువుగారు మా గురువుగారు ఒకరే అని, ఒక మహమ్మదీయ వృద్ధుడు కడపజిల్లాలోను, ఆ డాక్టరుగారు మా శిష్యులని ఒక విశ్వబ్రాహ్మణుడు గుడివాడలోను, ఒక బ్రాహ్మణుడు గుంటూరు జిల్లాలోను ప్రజలను మోసగించినట్లు, మాకు వార్తలు వచ్చినవి. ఇలాంటి వంచకులను నమ్మి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించుచున్నాము.

5-11-62 సోమవారము
రూం నెం 7, మోహన్ లాడ్జి, బస్ స్టాండుతో) చిత్తూరు

6-11-62 మంగళవారము
డాక్టర్ ఆర్ గోపీనాథ్‌గారి ఇంటిలో 28, గంగూంద్ర మంటపం వీధి, (మార్కెట్ ఎదురుగ)తిరుపతి

8-11-62 గురువారము;
9-11-62 శుక్రవారము
రూం నెం 21, గోకుల్ బృందావన్ హోటల్, నెల్లూరు

11-11-62 ఆదివారము; 12-11-62 సోమవారము
రూం నెం 8, మోడరన్ లాండ్రీ హోటల్ (విక్రాంతి భవనం), పార్కురోడ్, విజయవాడ

13—11—62 మంగళవారము
రూం నెం 2 వసంతమహల్ బ్రాంచి, (పెద్దవంతెన ఎదురుగ) ఏలూరు

15-11-62 గురువారము
హనుమాన్ టాకీస్, రాజమండ్రి

18—11—62 ఆదివారము
"రాజా క్వార్టర్స్, అలివరం జంక్షన్, వాల్తేరు R S

19—11—62 సోమవారము
జి వి వి శెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్‌పరివంలో, బరంపురం (ఒరిస్సా)

21—11—62 బుధవారము
శ్రీ సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని.

23—11—62 శుక్రవారము
రూం నెం 5, యూనిక్ లాడ్జింగ్, హనుమకొండ (వరంగల్)

25-11-62 ఆదివారము; 26-11-62 సోమవారము
రూం నెం 17, శంకర్‌షేర్ హోటల్, అప్‌జల్‌గంజ్, (గౌలిగూడ జామ్ దగ్గర) హైద్రాబాద్

28—11—62 బుధవారము
శాంతి నివాస్ రిసైరింగ్ రూమ్స్ (విడుర బిల్డింగ్స్) అనంతపురం

30-11-62 శుక్రవారము; 1-12-62 శనివారము
ఉడ్‌లాండ్స్ హోటల్ 1/23 ఎడ్వర్డ్ ఇలియట్స్‌రోడ్, మైలాపూర్, మద్రాసు - 4, ఫోన్ నెం. 086481

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహ (గంధులు) నపుంసకత్వము, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా ఉబ్బసము, టి బి, డయాబెటిస్ (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు), సన్నపాటివారు లావగుటకు

సూచన: డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే సఫలము చేయబడదు. ఔషధమునకై పూర్తిపైకము ముందుగా చెల్లించిన వారిపేరు రిజిష్టరు చేసికొని పరుస సంఖ్యలో ఔషధము పంపెదము. సమస్త మొండి వ్యాధులకుకూడ సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రు. 5 లు

పాతరోగులకు సలహా ఉచితము

గమనిక: డాక్టరుగారివద్ద ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తిమొత్తము చెల్లించి తీసుకోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు 20/-లు అడ్వాన్సుగా చెల్లించవలెను. మిగతా పైకమునకు ఔషధములు తంపెనీనుండి వి పి గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసుకోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ చేయబడవు.

ఫోన్ నెం 22
టెలిగ్రామ్సు "కిప్పెన్"
మార్కాపురం
కర్నూలుజిల్లా

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రొడక్ట్స్
పి. బి. నెం. 18.



లడక్‌లోని పాంగ్‌యాంగ్ సరస్సు, ఇక్కడ చైనా - భారత సైనికుల మధ్య తీవ్రపోరాటం జరింది, భారత సైనికులను చేరవేయటానికి వస్తున్న ఒక పడవను చిత్రంలో చూడవచ్చు